విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

శుక్రవారం 9, మే 2025. 4 పేజీలు



రూరల్‌లో అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు: అధికారంలో ఉన్నప్పుడు ఆయా ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేసే నాయకులకు ప్రజలు అన్నివేళలా అండగా ఉంటారని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి అన్నారు. నెల్లూరు రూరల్ లోని నల్లపురెడ్డి శ్రీనివాసులరెడ్డి విగ్రహం నుండి డైకాస్ రోడ్డు వరకు డివైడర్, సెంట్రల్ లైటింగ్, బిటి రోడ్డు వంటి అభివృద్ధి పనుల శంఖుస్తాపన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఎన్నో దశాబ్దాల తర్వాత తాను ప్రాతినిధ్యం వహించినఒకప్పటి రాపూరు నియోజవర్గం నేటి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అడుగిడిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి స్థానిక శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. అనంతరం 2 కోట్ల 67 లక్షల విలువ చేసేఅభివృద్ధి పనుల శంకుస్థాపన శిలాఫలకమును మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్థానికులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ నెల్లూరు రూరల్ ప్రాంతం అతి సున్నితమైన ప్రాంతమని, అటువంటి ప్రాంతంలో వరుసగా మూడుసార్లు శాసనసభ్యులుగా గెలవడం సామాన్య విషయం కాదన్నారు. గతంలో దివంగత నేత ఆనం వివేకానంద రెడ్డి,ప్రస్తుతం శ్రీధర్ రెడ్డిలకు మాత్రమే ఇటువంటి అపూర్వ అవకాశం కలిగిందన్నారు. సేవా దృక్పథంతో, చిత్తశుద్ధితో పనిచేసినప్పుడే ప్రజలు ఆదరిస్తారన్నారు. అదేవిధంగా కేవలం రెండు నెలల్లో 339 అభివృద్ధి పనులు పూర్తిచేయడం శ్రీధర్ రెడ్డికే సాధ్యమైనదన్నారు. రాజకీయాలంటే నిరంతర విద్య మాదిరియేనని, సమాజం యొక్క ఆలోచన విధానాన్ని అర్థంచేసుకుంటేనే విజయం సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని చిత్తశుద్ధి కలిగిన అపార అనుభవం కలిగిన నేత ఉండడంతో అభివృద్ధి పనులు ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నామన్నారు. ఇందుకు ప్రజలందరి సంపూర్ణ సహకారం అవసరమన్నారు. గతంలో పూర్తిగా నిర్వీర్యమై పోయిన వ్యవస్థలను కేవలం పది నెలల్లో గాడిలో పెట్టినఏకైక నాయకుడు ముఖ్యమంత్రిని తెలిపారు. ఇందుకు ప్రత్యక్ష సాక్ష్యమే గత నెలలో 3600 కోట్ల జీఎస్టీ రాష్ట్రం నుండి వసూలైనదన్నారు. ఇదే విధమైన అభివృద్ధిని కొనసాగించి రాబోయే సంవత్సరంలోపు పూర్తిస్థాయిలో రాష్ట్రం ఆర్థికంగా కుదుట పడుతుందన్నారు. అదేవిధంగా మన పొరుగు దేశం తీవ్ర అప్పుల పాలై, అచేతన వ్యవస్థలో ఉండి ఉగ్రవాదాన్ని భారతదేశం పైకి ఉసిగొల్పిన ప్రస్తుతతరుణంలో ప్రజలందరూ దేశ రక్షణకై ప్రధానమంత్రి, ముఖ్యమంత్రిలకు తమ సంపూర్ణ సహకారం అందించాలన్నారు.నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో తనదైన ప్రత్యేక ముద్ర వేసిన వ్యక్తి ఆనం రామ నారాయణ రెడ్డి చేతుల మీదుగా నేడు శంకుస్థాపన గావించిన అభివృద్ధి పనులను నిర్ణీత సమయంలో పూర్తి నాణ్యతా ప్రమాణాలతో నిర్మిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ భాను శ్రీ, నాయకులు గిరిధర్ రెడ్డి, ఆనం రంగమయూర్ రెడ్డి, గిరి నాయుడు, కార్పొరేటర్ అహల్య తదితరులు పాల్గొన్నారు.

రెవిన్యూ సేవలలో జవాబు దారీతనం ఉండాలి: జెసి



విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు: రెవిన్యూ సేవలను ప్రజలకు అందించే క్రమంలో జవాబుదారీతనం ఉండాలని అధికారులకు జిల్లా జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్ సూచించారు.గురువారం తిక్కన ప్రాంగణంలో రీ సర్వే, డిజిటలైజేషన్, నోషనల్ ఖాతాలు, నీటి తీరువా పన్ను వసూలు, సిటిజన్ సర్వీసెస్ తదితర రెవిన్యూ సంబంధిత విషయాలపై నెల్లూరు డివిజన్ తహసిల్దార్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రీసర్వే ఎటువంటి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా పూర్తి చేయాలని కోరారు. అదేవిధంగా రెవిన్యూ రికార్డులన్నింటినీ డిజిటలైజేషన్ చేసే ప్రక్రియ సజావుగా జరిగేలా ముందుగా రెవిన్యూ కార్యాలయాల్లో అందుబాటులో ఉన్న రికార్డుల జాబితా తయారు చేయాలన్నారు. నోషనల్ ఖాతాలను సాధారణ ఖాతాలుగా మార్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే రైతుల వద్ద నుండి నీటి తీరువా పన్నును వసూలు చేయాలని, పన్ను చెల్లించకపోతే ఆయకట్టు విస్తీర్ణ కొలతల్లో తేడాలు వచ్చే అవకాశం ఉందని రైతులకు అవగాహన కలిగించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం అందించే వివిధ రకాల పౌర సేవలకు సంబంధించి ఆయా లబ్ధిదారులకు నేరుగా ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా ప్రజాభిప్రాయం సేకరిస్తున్నారన్నారు. అలాగే పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారంలో ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా తగు జాగ్రత్తలు వహించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్వో ఉదయభాస్కరరావు, ఆర్డిఓ అనూష, సర్వే ఎడి నాగశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అంతా రెవెన్యూ మాయ

రెవెన్యూ అధికారులు నాటిన బోర్డ్ తొలగింపు అడ్డుకున్న గ్రామస్తులు

150 ఎకరాల ప్రభుత్వములకు స్కెచ్.

నేషనల్ హైవే 67 రావడంతో ప్రభుత్వ భూములకు రెక్కలు, చదును చేయడానికి రంగం సిద్ధం.

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు: కూటమి సర్కార్ కొలువు దీరిన నాటి నుంచి భూములు కొల్లగొట్టడం లో తెలుగు తమ్ముళ్ళు తల మునకాలై ఉన్నారు.ప్రభుత్వ పెద్దల సహకారంతో ఉండటంతో పేట్రేగిపోతున్నారు. రెవిన్యూ అధికారులు అండదండలతో రికార్డు తారుమారు చేసే స్కెచ్ వేస్తున్నారు.బుధవారం నాడు కలువాయి మండలం తెలుగు రాయ పురం ప్రభుత్వ భూములులో మొక్కలు తొలగించడానికి హిటాచీ వాహనం వచ్చి ఉంది నీ గ్రామస్తులు తహశీల్దార్‌కి ఫోన్ చేసిన ఆ వైపు చూడకపోవడం అనుమానానికి తావు ఇస్తుంది. గురువారం తెలుగు రాయపురం, సర్పంచ్ వి, రమణమ్మ ,మాజీ ఎంపీటీసీ బి.నారాయణ రెడ్డి మరియు దాదాపుగా 200 మంది గ్రామస్తులు తెలుగురాయపురం భూములను అనధికారికంగా చదునుచేయుటకు వచ్చిన హిటాచీ వాహనాన్ని అడ్డగించడంతో భయంతో ఆపరేటర్ పరారయ్యాడు. హిటాచీ వాహనాన్ని తెలుగురాయపురం భూముల్లో నుంచి తీసి వేయాలని గ్రామస్తులు హిటాచీ వాహనం పై నంబర్ కి కాల్ చేయగా మేనేజర్ అనే అతను తిరిగి గ్రామస్థులకు ఫోన్ చేసి మీ ఎంఎల్ఏ కి కాల్ చేసుకోండి అని ఎంఎల్ఏ నెంబర్ గ్రామస్థులకు మెసేజ్ చేశాడు. అప్పటికి వచ్చిన విఆర్ఓ కూడా వాహనదారుడికి కాల్ చేసిన అదే సమాధానం ఇచ్చాడు. 150ఎకరాలు భూమి బోర్డు ఏర్పాటు చేసిన తొలగించి చదును చేయడానికి రంగం సిద్ధం అవ్వడంతో గ్రామస్థుల ఐకమత్యంగా పోరాడి చివరికి చదును చేయకుండా ఆపారు.

తహసీల్దార్ వివరణ : వి ఆర్ ఓ స్టేట్మెంట్ తో కలువాయి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయమని ఆదేశించామని తెలిపారు.

ఘనంగా రెడ్‌క్రాస్ దినోత్సవం

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖ చైర్మన్ వాకాటి విజయ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు రెడ్ క్రాస్ కార్యాలయము నందు గురువారం ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రములో ముఖ్య అతిదులుగా రెడ్ క్రాస్ నెల్లూరు జిల్లా శాఖ కోశాధికారి సురేష్ కుమార్ జైన్, మేనేజింగ్ కమిటీ మెంబర్ దాసరి రాజేంద్ర ప్రసాద్, ఏంఎస్.ఆర్.స్పాస్టిక్స్ సెంటర్ ప్రిన్సిపాల్ పి.గురునాధ రావు డా.ఎస్.వరప్రసాద్, మెడికల్ ఆఫీసర్, రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్, పాల్గొనడం జరిగినది. ముందుగా రెడ్ క్రాస్ ఫౌండేర్ హెన్రి డ్యూనాంట్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది. నెల్లూరు రెడ్ క్రాస్ జిల్లా కార్యదర్శి పి.మస్తానయ్య రెడ్ క్రాస్ అందిస్తున్న వివిధ సేవలు- కాన్సర్ హాస్పిటల్, బ్లడ్ సెంటర్,తలస్సెమియాడే కేర్, స్పాస్టిక్స్ సెంటర్, గాంధీ ఆశ్రమం, జూనియర్/యూత్ రెడ్ క్రాస్, విపత్తుల నిర్వహణ, శీతల సేవపేటికలు, ఆంబ్యులెన్స్ సేవలు, ఆంటీ రాబీస్ వెక్సినేషన్ సెంటర్, జెనెరిక్ మెడికల్స్ తదితర కార్యక్రమముల గురించి తెలియచేసారు. తన సందేశములో ప్రపంచంలో రెడ్‌క్రాస్ రెడ్ క్రెసెంట్ ఉద్యమాన్ని స్థాపించిన దివంగత జీన్ హెన్రీ డునాంట్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మానవత్వం యొక్క దృఢమైన స్ఫూర్తిని ప్రతిబింబించేల రెడ్ క్రాస్ వాలంటీర్లు, సిబ్బంది భాగస్వాముల యొక్క అంకితభావం నిస్వార్థ సేవను గౌరవిస్తు అభినందించారు.ఈ సంవత్సరం మా థీమ్, “”మానవత్వం వైపు”ప్రతిధ్వనిస్తూ,రెడ్‌క్రాస్ ఉద్యమం యొక్క ప్రాథమిక సూత్రాలు: మానవత్వం, నిష్పాక్షికత, తటస్థత, స్వాతంత్ర్యం, స్వచ్ఛంద సేవ, ఐక్యత సార్వత్రికతను సమర్థిస్తానని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి నెల్లూరు జిల్లా వాలంటీర్లు,సిబ్బంది భాగస్వాములుప్రతిజ్ఞను పునరుద్ధరించుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా

2లో

సోమిశెట్టి మధుసూధన్ రావు పెద్ద ఖర్మకు హాజరైన అళహరి సుధాకర్

విశాలాంధ్ర-కావలి: ఉగ్రవాద దాడిలో మృతిచెందిన సోమిశెట్టి మధుసూధన్ రావు పెద్ద కర్మకు కావలి నియోజకవర్గ ఇంచార్జ్ అళహరి సుధాకర్ హాజరై వారి తల్లిదండ్రులను వారి శ్రీమతిని కలిసి తదుపరి మధుసూదన్ చిత్రపటానికి పూలతో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా అళహరి సుధాకర్ వారి కుటుంబసభ్యులకు మనోధైర్యం కలిగించేవిధంగా వారితో మాట్లాడి జనసేన క్రియాశీల కార్యకర్త ఇన్సూరెన్స్ అమౌంట్ మధుసూదన్ అకౌంట్‌లో క్రెడిట్ అయివుంటుంది చెక్ చేసుకోవలసినదిగా కోరారు అని అదే క్రమములో ఉప-ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ జనసేనపార్టీ తరుపున ప్రకటించిన 50 లక్షలు ఇద్దరు పిల్లల పేర్లమీద ఒక్కొక్కరికి 25లక్షలు ఫిక్స్ డిపాజిట్ చేసి త్వరలో వారికి అందిస్తారు. అని కోఆర్డినేటర్ బాలు వారికి తెలిపారని అని అన్నారు. వారి కుటుంబసభ్యులు పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇంచార్జితో కలిసి బాలు, శ్రీను, ఆలా శ్రీనాథ్, మండ శ్రీను, అగస్టీన్, సాదు శ్రీధర్, మురళి కృష్ణ, కొప్పుల లక్ష్మి, కవిత, మాధురి పాల్గొని మధుబాబు కి శ్రద్ధాంజలి ఘటించారు.

మధుసూదన్‌కు నివాళులు అర్పించిన కావలి ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కావలి: పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన కావలి పట్టణానికి చెందిన సోమిశెట్టి మధుసూదన్ రావు కు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి నివాళులర్పించారు. మధుసూదన్ ఉత్తర క్రియల కార్యక్రమం కావలి పట్టణంలోని ఏవిఎస్ కల్యాణ మండపంలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని మధుసూదన్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం మధుసూదన్ నివాసానికి చేరుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, నున్నా మురళి, జనసేన నాయకులు సమ్మను వెంకట సుబ్బయ్య, స్థానిక వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా రెడ్‌క్రాస్ దినోత్సవం

(మొదటి పేజీ తరువాయి) క్యాన్సర్ హాస్పిటల్ నందు రోగుల పరిచారకులకు ఆహారం,నీరు అందిస్తూ, వారికొరకు మజ్జిగ,మంచినీటి చలివేంద్రమును ఏర్పాటుచేశారు. వేసవిలో తీసుకోవలసినజాగ్రత్తలను తెలియజేశారు. రక్త దానకార్యక్రమమును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమములకు మానవత్వం, అంకితభావంనిస్వార్థ సేవలతో సహకరిస్తున్న రెడ్ క్రాస్ వాలంటీర్లు,సిబ్బంది భాగస్వాములకొనియాడుతూ ధన్యవాదములను తెలిపారు. ఈ సందర్భముగా దాసరి రాజేంద్ర ప్రసాద్ మేనేజింగ్ కమిటీ మెంబర్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ కార్యకలాపాలు వెన్నెముక అయిన మా అంకితభావం కలిగిన స్వచ్ఛంద సేవకులకు, సజావుగా మరియు సమర్థవంతంగా జరిగేలా చూడటానికి అవిశ్రాంతంగా పనిచేసే సిబ్బంది, మా భాగస్వాములు, దాతలు మరియు మద్దతుదారులకు "మానవత్వం వైపు" నెల్లూరు రెడ్ క్రాస్తో కొనసాగుతున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఏం.ఎస్.ఆర్.స్పాస్టిక్స్ సెంటర్ ప్రిన్సిపాల్ పి.గురునాధ రావు, ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం సందర్భంగా సెక్రటరీ జనరల్, ఐ.ఆర్.సి.ఎస్., నేషనల్ హెడ్ క్వార్టర్స్ వారి సందేశమును రెడ్ క్రాస్ వాలంటీర్లు, సిబ్బంది, భాగస్వాములు, దాతలు,మద్దతు దారులకు తెలియపరచారు. ఈ కార్యక్రమములో సాయిరాం ,కన్వీనర్‌బీ వాలంటీర్లు, దాతలు రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

పిలిమిట్లకు నివాళులర్పించిన కావలి ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కావలి: మద్దూరుపాడు చెరువు నీటి సంఘం అధ్యక్షులు పిలిమిట్ల వెంకటేశ్వర్లు ఉత్తర క్రియల కార్యక్రమం కావలి పట్టణంలోని మద్దూరుపాడులోని వారి నివాసంలోబుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని వెంకటేశ్వర్లు చిత్రపటానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, కొండా వెంకట్రావు, స్థానిక వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి పై మండిపడ్డ తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర-కావలి: అమృత్ పథకం పైలాన్ ను కూలుస్తానని చెప్పి మరీ కూల్చింది మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కాదా? అని తెలుగు తమ్ముళ్లు అన్నారు. బుధవారం కావలి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, నాయకులు మధుబాబు నాయుడు, తిరివీధి ప్రసాద్ దేవరకొండ శ్రీను, జనసేన నాయకులు సిద్ధు తదితరులు మాట్లాడారు. అప్పటి కేంద్రమంత్రి వెంకయ్య నాయుడు సహకారంతో 2019లో కావలి పట్టణ ప్రజల దాహార్తి తీర్చడానికి 100 కోట్ల వ్యయంతో చేపట్టిన అమృత్ పథకం పైలాన్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏప్రిల్ 11, 2020న దానిని ధ్వంసం చేసి నామ రూపాలు లేకుండా, కనీసం శిధిలాలు కనబడకుండా వైసీపీ నాయకులు, కొంతమంది విలేఖరులు చేయడం జరిగిందని తెలిపారు. పైలాన్ కూల్చిన విలేకరులపై కేసులు పెట్టకూడదా? విలేఖరులు అయితే కేసులు ఉండవా? అని ప్రశ్నించారు. పైలాన్ ధ్వంసం చేసింది నిజమా? కాదా? మీ ప్రమేయంతో జరగడంతో ఆ కేసు దర్యాప్తు జరగకుండా కేసును మూసివేసింది మీరు కాదా? అని అన్నారు. 2019 - 24 మధ్య కాలంలో కావలిలో అసలు భారత రాజ్యాంగం నడిచిందా? అని ప్రశ్నించారు. దళితులపై, విలేకరులపై, సామాన్యుల పై దాడులు చేయించింది మీరు కాదా? అని అన్నారు. ప్రశ్నించిన అనేకమంది టిడిపి నాయకులపై అనేక కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు పై ఉన్న అక్రమ కేసులు, వైసిపి నాయకుల పై ఉన్నాయా? అని ప్రశ్నించారు. వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేశారని, 2019-24 ఒక చీకటి అధ్యాయం అని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి నటన చూస్తే కమలహాసన్ కూడా ఆశ్చర్యపోతాడని అన్నారు. డబ్బే వ్యామోహం గా పనిచేసిన ఏకైక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అని అన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన కావలికి చేసిన అభివృద్ధి శూన్యం అని మండిపడ్డారు. పోలీస్, రెవిన్యూ, రిజిస్ట్రేషన్ కార్యాలయాల నుండి డబ్బులు వసూలు చేసిన ఘనుడు ప్రతాప్ రెడ్డి అని తెలిపారు. కరోనా సమయంలో వ్యాపారస్తుల నుండి భారీగా వసూళ్లు చేసిన ఘనత ప్రతాప్ రెడ్డి ది అని అన్నారు. రౌడీయిజం గురించి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ఉంటే ప్రజలు ముక్కున వేలు వేసుకుంటున్నారని, వడ్డీతో సహా చెల్లించడానికి తిరిగి ఆయన గెలిస్తే కదా అని అన్నారు. కూటమి పాలనలో 10 నెలల్లోనే అవినీతి జరుగుతుందని చెప్పటం విడ్డూరం అని అన్నారు. కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి సొంత నిధులు వెచ్చించి ప్రజాసేవ చేస్తున్నారని, కక్ష తీర్చుకునే కార్యక్రమాలు చేపట్టడని అన్నారు. పది సంవత్సరాలుగా మాజీ ఎమ్మెల్యే చేయలేని అనేక అభివృద్ధి పనులను కావ్య క్రిష్ణారెడ్డి 10 నెలల కాలంలోనే చేశాడని గుర్తు చేశారు. కావలిని అభివృద్ధి చేయడమే ఎమ్మెల్యే లక్ష్యమని, అందుకే పైలాన్ కూల్చిన చోటే 100 అడుగుల ఎత్తులో జాతీయ జెండాను స్థాపించాడని తెలిపారు. జలదంకి ఎంపీపీగా క్రిష్ణారెడ్డి పోటీ చేసే సమయంలో పూర్తి మెజారిటీ ఆయనకే ఉన్నదని, కిడ్నాప్ లు చేసింది ఎవరో అందరికీ తెలుసని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ఉన్నదని, ప్రతి పథకం అమలు చేసి తీరుతుందని తెలిపారు. పైలాన్ ఘటనతో సంబంధం లేకుంటే మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి శివాలయం కోనేరులో మునిగి చెప్పాలని అన్నారు. లేకుంటే వెంటనే పోలీసులకు సరెండర్ కావాలన్నారు. ఇంటింటికి ఎమ్మెల్యే కార్యక్రమంతో కావలి పట్టణ ప్రజలు ఎమ్మెల్యేకు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. ప్రతి వార్డులో ఆయన పర్యటించి స్థానికంగా సమస్యలు తెలుసుకుంటూ సత్వరం పరిష్కరిస్తూ ఉన్నారని తెలిపారు. వ్యక్తిగత విమర్శలు మాని కావలి అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, హజరత్, వల్లెరి వెంకట కిరణ్, అక్కిలగుంట సూర్య ప్రకాష్, అభిసాగర్, ఆళ్ల శ్రీను, అన్సర్, ఖమర్ బాబు, పైడి శ్రీహర్ష, అల్ హార్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

సంఘం శరణం గచ్ఛామి నాటక ప్రదర్శన

విశాలాంధ్ర-వలేటివారిపాలెం. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి మహోత్సవాల సందర్భంగా వలేటివారిపాలెం మండల కేంద్రంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం , స్థానిక అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో వలేటివారిపాలెం మండల కేంద్రంలోని పంచాయతీ ఆఫీస్ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విశ్వ జ్ఞాని, భారతరత్న, నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి గ్రామ సర్పంచ్ సాదు శ్రీలత, గ్రామ పెద్ద బీరకాయల మాల్యాద్రి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. అనంతరం యువకులు చిత్రపటానికి పూలు వేస్తూ అంబేద్కర్ ఆశయాలు కొనసాగిస్తాం అని నినాదించారు. ఈ కార్యక్రమానికి కెవిపిఎస్ వలేటివారిపాలెం మండల మాజీ కార్యదర్శి ఎస్ చెన్నకేశవులు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్, ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మాదాల రమణయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దువ్వూరి జాన్, కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు గుండ్ల తోటి మాధవమూర్తి, కెవిపిఎస్ వలేటివారిపాలెం మండల అధ్యక్షులు మంగి జకరయ్య, మండల నాయకులు పఠె భాస్కరరావు తదితరులు మాట్లాడారు. ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంటే రాజ్యాంగం వ్రాశాడు, రిజర్వేషన్లు తెచ్చాడు అని రెండు మాటలే చెప్పు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అణగారిన వర్గాలకు, కార్మికులకు, మహిళలకు, రైతాంగానికి, మొత్తంగా ఈ దేశానికి చేసిన సేవలను విస్మరిస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని పాలకులు, ఆధిపత్య వర్గాలు కొన్ని తరగతులకే పరిమితం చేయడాన్ని తప్పు పట్టారు. అంబేద్కర్ కొందరికే చెందిన వ్యక్తి కాదు, అందరివాడని, అన్ని తరగతుల ఆశా దీపమని తెలిపారు. నేడు అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ప్రక్కన పెట్టి నేటి పాలకులు మనువాదాన్ని అమలు చేస్తూ ప్రజల మధ్య విభజన తెస్తూ,వైషమ్యాలు పెంచుతున్నారని, ఐక్యతను దెబ్బతీస్తున్నారని విమర్శించారు. అందుకే అంబేద్కర్ ని అందరికీ పరిచయం చేస్తూ అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారిచే సంఘం శరణం గచ్ఛామి అంబేద్కర్ జీవిత చరిత్రను కళారూపకం నాటకం ద్వారా ప్రజలందరికీ తెలియపరుస్తున్నామని పేర్కొన్నారు. కళాకారులు ప్రదర్శించిన నాటకం విశేషంగా ఆకట్టుకుందని ప్రజా కళాకారులు పోకూరు గ్రామానికి చెందిన దాస్ తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులతో పాటు, స్థానిక అంబేద్కర్ యూత్ నాయకులు ఎస్ చిన్న మాల కొండయ్య, సన్నీ, ఆరెతోటి రవి, దార్ల కిషోర్, చెన్న కృష్ణ, సాదు అనిల్, ఏ వేణు, దాసరి మధు, ఏ రమేష్, సిహెచ్ శివరామయ్య, ఎస్ లక్ష్మయ్య , మేస్త్రి రామాంజయ్య తోపాటు గ్రామ పెద్దలు నివాళు లర్పించిన వారిలో ఉన్నారు. నాటకాన్ని చివరివరకు ఆసక్తికరంగా మహిళలు తిలకించారు

కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించి నూతన రేషన్ కార్డులు, దరఖాస్తు కొరకు, అర్హత కలిగిన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని తాసిల్దార్ శ్యాంసుందర్ రాజు తెలిపారు. నూతన రేషన్ కార్డులు, డిలేషన్, కుటుంబ సభ్యులు చేర్చుట , అదేవిధంగా అడ్రస్లు మార్పులు,చేర్పులు, చేసుకొనుటకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు, అర్హులైన వారు సంబంధిత సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

పెంచలకోన బ్రహ్మోత్సవాలకు ఆర్టీసి బస్సులు ఏర్పాటు

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన బ్రహ్మోత్సవాలకు పెంచలకోన నుండి వివిధ ప్రాం తాలకు ఏపి ఎస్ ఆర్టీసి బస్సుల సమయముల వివరముల గోడ పత్రికలను ప్రయాణికులకు తెలియ జెయుటకు అన్ని సత్రాలలో,బస్ షెల్టర్ వద్ద,వాటర్ ప్లాంట్ లో వద్ద దుకాణాల సముదాయం వద్ద అన్ని కూడలిలో గోడ పత్రికలను, బోర్డులను ఏర్పాటు చెయడం జరిగిందని రాపూరు ఆర్టీసి డిపో మేనెజర్ వై.అనిల్ కుమార్ తెలిపారు.

తలసేమియా బాధిత చిన్నారుల జీవితంలో వెలుగును నింపుదాం

- కావలి రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్

విశాలాంధ్ర - దగదర్తి : తలసేమియా బాధితులకు ఆశాకిరణం రెడ్ క్రాస్ తలసేమియా కేంద్రం అని కావలి రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ పేర్కొన్నారు. గురువారం రెడ్ క్రాస్ తలసేమియా డే కేర్ సెంటర్ లో ప్రపంచ తలసేమియా దినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తలసేమియా బాధిత చిన్నారులకు ఆటలు, సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. కావలి రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యురాలు, న్యాయవాది గొట్టిపాటి మనోరమ చిన్నారులను షాపింగ్ మాల్ కు తీసుకువెళ్లి వారు కోరిన రెడీమేడ్ దుస్తులను కొని ఇచ్చారు. అనంతరం రెడ్ క్రాస్ తలసేమియా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శ్రీరాం మనోహర్ బాబు, డాక్టర్ పామూరు శ్రీధర్, డాక్టర్ రమ్య బాధిత చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడుతూ దాతల సహకారంతో అత్యంత నాణ్యమైన సేవలు అందించే తలసేమియా ఆసుపత్రి ఏర్పాటు చేశామని అన్నారు. తలసేమియా చిన్నారులకు ప్రతీ 2, 3 వారాలకు ఒకసారి రక్తం ఎక్కించడంతో పాటు, ఉచితంగా మందులు, పౌష్టిక ఆహారం అందజేస్తున్నామని పేర్కొన్నారు. పలు ప్రైవేట్ ఆసుపత్రుల సహకారం అందిస్తున్నారని వివరించారు. వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో రక్తలేమితో ఉన్న పిల్లలను గుర్తించి, వారికి తలసేమియా పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు. తలసేమియా బాధితులకు, వారి తల్లిదండ్రులకు కావలి రెడ్ క్రాస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు, తల్లి దండ్రులకు బహుమతులు, దుస్తుల కిట్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రతినిధులు, దాతలు, టీం సేవియర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

పరిశుభ్రతపై వార్డు స్థానికులతో సయ్యద్ అభినందనలు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మెజర్ పంచాయతీలో వార్డు సభ్యు లు వారి వారి వార్డుల్లో ప్రత్యక్ష పర్య వేక్షణలో పారిశుద్ధ్యం పనులు చెప దుతున్నారు. ముఖ్యంగా 7 వార్డు సభ్యురాలు స్థానిక ప్రజల చేత అభినందనలు అందుకొంటున్నారు. తన వార్డు లో పారిశుద్ధ్యం,డ్రైనేజ్, విద్యుత్, పరిశుభ్రత పై ఎప్పటి క ప్పుడు ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వ హిస్తు,ఇతర సమస్యలున్న పరిష్క రిస్తు వార్డు స్థానికుల ప్రశంసలు అం దుకుంటున్న వార్డు సభ్యురాలె కా కుండా ఎస్సీ,ఎస్టి,బిసి, మైనా రాటీ యునైటెడ్ ఫోరం జిల్లా అధ్యక్షురాలు, ఉపాధ్యాయురాలు సయ్య ద్ ఆరీఫా. అన్నారు.

ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలను జయప్రదంచేయాలి: జిల్లా కార్యదర్శి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:తిరుపతి నగరంలో జరగబోయే 17వ ఏఐవైఎఫ్ జాతీయ మహాసభ లను జయప్రదం చేయాలని కోవూరు లో వాల్ పోస్టర్లను విడుదల చేసిన ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ మున్న,కోవూరు నుండి యువతి యువకులు తరలివచ్చి తిరుపతిలో జరగబోయే జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ మున్న పిలుపునివ్వడం జరిగింది.అఖిల భారత యువజన సమాఖ్యజాతీయ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి ఏఐవైఎఫ్ షేక్ మున్న తెలిపారు. ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలకు సంబందించిన పోస్టర్లను విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 15 నుంచీ 18 వరకు చారిత్రాత్మక నగరమైన తిరుపతిలో మొట్ట మొదటి సారిగా యువజన సమాఖ్య జాతీయ మహా సభలు జరగబోతున్నాయన్నారు. ఈ మహా సభలు చాలా ప్రాధాన్యతతో కూడుకున్నవని,దేశంలోని మొత్తం రాష్ట్రాల నుండి యువజన సమాఖ్య ప్రతినిధులు వస్తున్నారని,వేలాది మంది , యువతి,యువత తిరుపతినగరంలో జరిగే భారీ ర్యాలీలో కదం తొక్కబోతున్నారని, సుమారు వెయ్యి మంది ప్రతినిధులతో సభ మూడు రోజులపాటు ఈ మహాసభలు జరుగుతాయన్నారు. దేశంలో పేరుకుపోతున్న నిరుద్యోగం, అశాంతి, ప్రాంతీయ,మత తత్వ విధానాలు ,జాతీయ విద్యా విధానం,ఉపాధి తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించి,భవిషత్ కార్యాచరణను రూపొందించుకోవడం జరుగుతుం దన్నారు. కావున విద్యార్థులు, యువకులు ఈ మహాసభల్లో ఏఐవైఎఫ్ జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఏఐవైఎఫ్ శాఖ కార్యదర్శి పటాన్ మీరా అహ్మద్ షానవాజ్ గౌసు రెహమాన్ అబ్దుల్లా గయాజ్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-ఉదయగిరి: సబ్ డివిజన్ పరిధిలోని సీతారాంపురం దుత్తలూరు ఉదయగిరి వరికుంటపాడు మర్రిపాడు మండలాల చెందిన రైతులు అన్నదాత సుఖీభవ పథకంలో నమోదు చేసుకోవాలని వ్యవసాయ సంచాకులు పి చెన్నారెడ్డి గురువారం ఓ ప్రకటనలు తెలిపారు అన్నదాత సుఖీభవ క్రింద అర్హత గల రైతులను గుర్తించే ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు వెబ్ ల్యాండ్ లో భూమి కలిగిన రైతుల వివరాలను అన్నదాత సుఖీభవ వెబ్సైట్లో గ్రామ వ్యవసాయ సహాయకులు రైతు సేవ కేంద్రాలలో జాబితాను ఉంచినట్లు ఆయన తెలిపారు రాజ్యాంగ పదవుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు నెలకు పదివేలు రూపాయలు మించి పెన్షన్ పొందుతున్న వారు ఇన్కమ్ టాక్స్ కట్టేవారు భూమిలేని వారు చనిపోయిన వారు ఈ పథకానికి అర్హులు అన్నారు రైతు కేంద్రాల్లో ఈనెల 20 లోపు అర్హత గల రైతులకు గుర్తింపు కార్యక్రమం అనంతరం ఆర్ టి జి ఎస్ వారు అన్ని రికార్డులు పరిశీలించి గ్రామ వ్యవసాయ సహాయకులకు పంపడం జరుగుతుం దన్నారు ప్రతి రైతు ఈ కేవైసీ చేయుట ద్వారా అర్హత గల రైతుల తుది జాబితాను ఈ పథకానికి అర్హులుగా గుర్తించడం జరుగుతుందని తెలిపారు

దశదినకర్మ కార్యక్రమానికి హాజరైన ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు: సంతనూతలపాడు నియోజకవర్గం అమ్మనబ్రోలు గ్రామంలో బాపట్ల టిడిపి అధికార ప్రతినిధి మరియు నాగులుప్పలపాడు మాజీ ఎంపీపీ వీరయ్య చౌదరి దశదినకర్మ కార్యక్రమం ఈరోజు బుధవారం జరగగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హాజరై వీరయ్య చౌదరి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు...

సోలార్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కావలి: కావలి పట్టణం ముసునూరులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సౌమ్య సోలార్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి బుధవారం పాల్గొన్నారు. సోలార్ ప్యానెల్స్ ను పరిశీలించారు. సోలార్ వాడకం వలన కరెంట్ బిల్లులు తగ్గించుకోవచ్చని, ప్రభుత్వ సబ్సిడీ లభిస్తుందని తెలిపారు. పర్యావరణానికి అనుకూలమైన సోలార్ వాడాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. షాపు యాజమాన్యం ఎమ్మెల్యే ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, ఉప్పుటూరి బాలగురు స్వామి, లింగం మాల్యాద్రి, బొట్లగుంట శ్రీహరి నాయుడు, బిట్రగుంట వెంకట్రావు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

అన్నదాత సుఖీభవ నమోదు చేసుకోండి

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: మండలం లోని రైతులు ప్రతి రైతు కేంద్రంలో అన్నదాత సుఖీభవ కు సంబంధించిన డేటా వెరిఫికేషన్ 20-05.25 తేదీ వరకు ఆన్ లైన్ లో అన్నదాత సుఖీభవ పోర్టర్ లో రైతు సేవకేంద్రం సహాయకులు నమోదు చేయడం జరుగుతుందని మండలవ్యవసాయశాఖ అధికారి ఎం. హేమంత్ భరత్ కుమార్ గురువారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ2025 ం 26 సంవత్సరానికి గాను ప్రభుత్వం వారు అన్నదాత సుఖీభవ పథకానికి మార్గదర్శకాలు విడుదల చేయడం జరిగినది. సంవత్సరానికి ఒక రైతు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం 14,000 కేంద్ర ప్రభుత్వం 6,000 చొప్పున మొత్తం 20,000 రూపాయలు సాగు ఖర్చుల కొరకు జమ చేయడం జరుగుతుంది. ప్రతి రైతు సేవ కేంద్రంలో దీనికి సంబంధించిన డేటా వెరిఫికేషన్ 20.5.25 వరకు ఆన్లైన్లో అన్నదాత సుఖీభవ పోర్టల్ లో రైతు సేవ కేంద్రం సహాయకులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. అన్నదాత సుఖీభవ స్కీము నందు ఒక సంస్థకు సంబంధించిన భూములు, రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు (జిల్లా పరిషత్ చైర్మన్ ,మేయర్లు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీస్ మొదలైన వారు) ఉద్యోగస్తులు ,రిటైర్ అయిన ఉద్యోగస్తులు, (పదివేలపైన పెన్షన్ తీసుకునేవారు)(4 వ తరగతి ఉద్యోగస్తులు తప్ప) ఆదాయపన్ను చెల్లించువారు, రిజిస్టర్ చేసుకుని ప్రాక్టీస్ చేస్తున్న వారు(వైద్యులు, ఇంజనీర్లు, న్యాయవాదులు, చార్టెడ్ అకౌంటెంట్స్, ఆర్కిటెక్ట్), నాన్ అగ్రికల్చర్ ల్యాండ్ (హౌస్ సైట్స్) గా కన్వర్ట్ అయిన రైతుల భూములు (ఒకవేళ రెవెన్యూ రికార్డులో అప్డేట్ అయినా కాకపోయినా) ఈ అన్నదాత సుఖీభవ స్కీమ్ కు అనర్హులు.వ్యవసాయ,ఉద్యాన, సెరికల్చర్ లో సాగు భూమి వున్న ప్రతి రైతు అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులు అవుతారని అన్నారు. ఈ డేటా వెరిఫికేషన్ అనేది గ్రామస్థాయిలో వ్యవసాయ మరియు రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో జరుగుతుంది. ఈ డేటా వెరిఫికేషన్ తర్వాత ఆర్ టీ జీ ఎస్ పోర్టల్ లో డేటా రీ వాల్యు డేట్ అవుతుందని, ఫైనల్ లిస్ట్ మరల గ్రామస్థాయి రైతు సేవా కేంద్రం సహాయకులకు వస్తుందని అన్నారు.వారు ఫేషియల్ ఈ -కేవైసీ ద్వారా ఆయా రైతులను మరలా నమోదు చేసినట్లయితే వారు చివరకు అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులవుతారని అన్నారు. కావున ప్రతి రైతు తమ తమ ఆధార్ మరియు భూమి వివరాలతో మీ పరిధిలోని రైతు సేవ కేంద్రం సహాయకులను కలిసి వివరాలను పరిశీలించుకోవాలని అని మండల వ్యవసాయ అధికారి ఎం హేమంత్ భరత్ కుమార్ తెలియజేశారు.

కార్మికుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన మేయర్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: నెల్లూరు నగర పాలక సంస్థకు సంబంధించి కార్మికుల సమస్యల గురించి గురువారం మేయర్ ను తన చాంబర్ నందు కలిసి వినతిపత్రం అందజేసిన ఎ పి వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర పారిశుద్ధ్యంలో కార్మీకుల కష్టమే కీలకం అని తెలిపారు. నెల్లూరు నగర పాలక సంస్థ కార్మీకుల సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తాం అని మేయర్ తెలియజేశారు.

లక్ష్మీ నరసింహుని సేవలో తెలంగాణ హై కోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మం డలం లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో స్వయంభువుగా వెలసి భక్తుల ఆరాధ్య దైవంగా వెలుగోందుతున్న శ్రీ పెనుశీల లక్ష్మీ నరసింహస్వామి ఆదిలక్ష్మి, చెంచు లక్ష్మీ,ఆంజనేయ స్వామి వార్లను గురువారం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ జేపీ సుధ దంపతులు దర్శించుకున్నారు.

వైభవంగా ఏకాదశి పూజలు

విశాలాంధ్ర:-మనుబోలు:స్థానిక విష్ణు దేవాలయంలో ఏకాదశి పర్వదినాన్ని పురస్కరిం చుకొని గురువారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. స్థానిక విష్ణు దేవాలయంలో వెలసి ఉన్న శ్రీ భూదేవి శ్రీదేవి సమేత చెన్నకేశవ స్వామి వార్లకు గురువారం ఆలయ అర్చకులు హనుమాచార్యులు సుప్రభాత సేవ నిర్వహించిన అనంతరం పంచామృత అభిషేకాలను సాంప్రదాయపద్ధంగా వేదమంత్రాలతో నిర్వహించారు. అనంతరం స్వామి వార్లను ప్రత్యేకంగా పూలతో నూతన వస్త్రాలతో అలంకరించారు. వేదమంత్రాలతో పూజ, అర్చనను, వివిధ హారతులు ఇచ్చి పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దామిశెట్టి బ్రదర్స్ ఉభయ దాతలుగా వ్యవహరించారు.

ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపకుడికి పీహెచ్‌డీ

విశాలాంధ్ర-కందుకూరు: ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల ఈ.ఈ.ఈ విభాగంలో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ షేక్ ఆరిఫ్ విద్యుత్ పంపిణీ వ్యవస్థల విద్యుత్ నాణ్యత మెరుగుదలపై పరిశోధనలు చేసి పీహెచ్‌డీ డిగ్రీ సాధించారు. ఆయన పంజాబ్ రాష్ట్రం ఫగ్వారాలోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ నుంచి "మెటా హ్యూరిస్టిక్ సాంకేతికాలతో పంపిణీ వ్యవస్థలలో పంపిణీ యెరుకల సరైన వినియోగం ద్వారా పవర్ క్వాలిటీ మెరుగుదల" అనే అంశంపై పరిశోధనలు నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డా. కె. రామయ్య మాట్లాడుతూ, "ఆరిఫ్ మే 8న యూనివర్సిటీ నుంచి తన పీహెచ్‌డీ ప్రొవిజనల్ సర్టిఫికేట్‌ను స్వీకరించారు. మా కళాశాల అధ్యాపకులు పరిశోధనల వైపు ముందుకు వెళ్లేందుకు నిరంతరంగా ప్రోత్సాహం అందిస్తోంది. ఇది విద్యా నాణ్యత మెరుగుదలకు దోహదపడుతుంది" అని అన్నారు.టెక్నికల్ డైరెక్టర్ డా. కె. విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ, "ఆరిఫ్ పరిశోధన సమయంలో 5 అంతర్జాతీయ జర్నల్ పబ్లికేషన్లు, 3 అంతర్జాతీయ కాన్ఫరెన్సులు, 1 పెటెంట్ నమోదు చేయడం విశేషం. ఇది వ్యక్తిగతంగా ఆయన విజయమే కాకుండా, సంస్థ ప్రతిష్ఠను కూడా పెంచుతుంది" అని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. సి. హెచ్. రవి కుమార్ మాట్లాడుతూ "ఆరిఫ్ సాధించిన విజయం ఇతర అధ్యాపకులకు ఆదర్శంగా నిలుస్తుంది. విద్యా రంగంలో పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వాలన్న మా దృష్టిని ఇది బలంగా ప్రతిబింబిస్తోంది" అని అన్నారు.ఆరిఫ్ తన పరిశోధనకు సహకారం అందించిన గైడ్‌గా డా. సురేష్ కుమార్ సుదబత్తుల, కో-గైడ్‌గా డా. సచిన్ మిశ్రాకు మరియు ప్రకాశం కళాశాల యాజమాన్యానికి ఆరిఫ్ కృతజ్ఞతలు తెలిపారు.ఆరిఫ్ విజయం తెలిసిన వెంటనే వైస్ ప్రిన్సిపాల్ వి. హరి బాబు, ఆర్ అండ్ డి డీన్ యం. లక్ష్మణ రావు, అధ్యాపకులు, విద్యార్థులు

గోనుపల్లిలో అంబరాన్ని అంటిన సంబరాలు

ఉభయదేవేరులతో కోనకు చేరిన నృసింహస్వామి

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మం డలం లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకొన లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారం భమయ్యాయి. అత్తారింటి నుంచి కొత్త అల్లుడు ఉభయనాంచారుల తో కలిసి పెంచలకొన చేరడంతో పెనుశీల నరసింహుని బ్రహ్మోత్స వాలు అంగరంగ వైభవంగా మొ దలయ్యాయి.పెళ్లి కొడుకైన పెంచల నరసింహ స్వామిహిరణ్యక శిపుని వధంతం ఉగ్రరూపుడైన స్వామివా రు నరసింహ అవతారంలో వెలు గొండల్లో సంచరిస్తుండగా చెంచురా జు కుమార్తె చెంచులక్ష్మి చెలిమితో శాంతించారు.ఆమెను పెళ్లి చేసు కున్నట్లు పురాణాలు చెబుతున్నా యి. అందువల్ల ప్రతి ఏడాది గోనుప ల్లిలో పెంచలనరసింహస్వామి పెళ్ళి కొడుకై ఉదయం గిరిజన కాలనీకి వచ్చారు.గోనుపల్లి గిరిజనకాలనీలో పెళ్లి సందడి నెలకొంది. గోనుపల్లి లోని పెంచలస్వామి ఆలయంలో ఉన్న ఉత్సవమూర్తులను దేవాదా య శాఖ సిబ్బంది గిరిజన కాలనీకి తీసుకువచ్చారు.ఈ మార్గంలో శ్రీవారు పెంచలకొనకు బయల్దే రాల్సి ఉం డటంతో దేవ దేవేరులకు తమ చెం తకు రాగానే గిరిజనకాలనీ వాసు లు కొత్త అల్లుడు రాకతో గిరిజన వాడలో సంబరాలు అంబరాన్నం టాయి..ఇంటికోచ్చిన అల్లుడికి గిరిజనుల ఆచారం ప్రకారం పుట్ట తేనె,ఇంజెటి గెడ్డలు,నారె మొలత్రా డు సారె గా యిచ్చారు. గిరిజనవా డలోప్రతి ఇంటి వద్ద ప్రత్యేక పంది ళ్ళు వేసి వధూవరులకుఆతిథ్యం ఇచ్చి ఘన స్వాగతం పలికిపూజలు నిర్వ హించారు. గోనుపల్లి నుంచి పెంచల కొన వరకు పల్లకిలో కొలు వు దీర్చి బోయలు మోసుకుంటూ తీసుకువ చ్చారు,దేవస్థాన ఉపకమీ షనర్ పో రెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఆలయ ఫెస్టివల్ కమిటీ చెర్మన్ చెన్ను తిరు పాల్ రెడ్డి, సభ్యులు, అర్చకులు, దేవస్థాన సిబ్బంది, పోలీసులు, భక్తులు స్వామివారి పల్లకి తో గొల్లబోయికి తొలిదర్శనం. పెనుశీల లక్ష్మీనరసింహస్వామి గ్రామానికి వచ్చిన తొలిసారి గొర్రెల కాపరికి తొలి దర్శనం ఇవ్వడంతో బ్రహ్మో త్సవాల్లో భాగంగా గోనుపల్లి సమీపంలోని గోల్లబోయిన ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. శ్రీవారు అప్పట్లో గ్రామానికి చేరుకున్నప్పుడు తమ మహిమలు గురించి గ్రామస్తులకు వివరించి తమకు ఆలయం నిర్మించమని చెప్పి వెనుతిరిగి చూడకుండా వెళ్లమని గోల్లబోయిని ఆదేశించార ని పురాణాలు చెబుతున్నాయి. అయితే గొల్లబోయి వెనుతిరిగి చూడడంతో గొల్లబోయి శిలారూపందార్చలని పురాణాలు తెలిపా యి. ఏటా శ్రీవారు సతీసమేతంగా గొల్లబోయికి తొలి దర్శనమిచ్చిన అనంతరం కొనకు చేరుకుంటారు పల్లకిలో విశేష అలంకారణలో ఆశీనులైన స్వామి,అమ్మవార్లను చూసిన భక్తులు గోవింద నామ స్మరణలతో భక్తి పారవశ్యంలో మునిగిపోయారు.శ్రీవార్లను పల్ల కిలో గోవిందనామ స్మరణ చేసు కుం టూ.పెంచలకొనకు చేరుకున్నారు. ఆలయ ముఖద్వారం వద్ద ఆలయ అర్చకులు, దేవస్థానం సిబ్బంది, ఉత్సవ కమిటీ సభ్యు లు స్వామివారి కి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

జెన్కోలో మాక్ డ్రిల్

విశాలాంధ్ర-ముత్తుకూరు: ప్రస్తుతం దేశంలో ఉన్న పరిస్థితుల దృశ్యం దేశవ్యాప్తంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముఖ్యమైన ప్రదేశాలలో మా మాక్ డ్రిల్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. అందులో భాగంగానే గురువారం మండలంలోని నేలటూరు లో ఉన్న శ్రీ దామోదరం సంజీవయ్య సూపర్ క్రిటికల్ 2400 మెగా బాట్ల కర్నూల్ విద్యుత్తు ప్రాజెక్టులో కృష్ణపట్నం స్టేషన్ పరిధిలో ఈ ప్రాజెక్టులో మార్క్ డ్రిల్ కార్యక్రమం అధికారులకు సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి నాయక్, కృష్ణపట్నం, ముత్తుకూరు పోలీస్ స్టేషన్లు ఎస్ఐలు. శ్రీనివాసులరెడ్డి, విశ్వనాథరెడ్డి లు తెలిపారు. ఈ సందర్భంగా విదేశీ దుష్టశక్తులు ఈ ప్రాంతంలో వైమానిక దాడులు నిర్వహించినప్పటికీ తక్షణం ఏ విధంగా స్పందించి ప్రమాదాల నుండి బయట పడాల అన్న విషయాలపై మార్క్ డ్రిల్ ద్వారా అవగాహన కల్పించామని తెలిపారు.పోలీసు, రెవెన్యూ, థర్మల్ కేంద్రం సిబ్బంది ,ఆపద జరిగినప్పుడు ఏం చేయాలో ప్రదర్శించి చూపారు. దాడులు జరిగే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఎలాంటి జాగ్రత్తలు పాటించాలో, యుద్ధ సమయంలో వచ్చే సైరన్ లపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో జెన్కో సిఈ .సుధీర్ బాబు, రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు, ఏఆర్ డీఎస్పీ చంద్రమోహన్, జెన్కో ఎస్పీఎఫ్ అధికారి ఎంఎస్ రెడ్డి, విజిలెన్స్ అధికారి మురళీధర్, తాసిల్దార్ స్వప్న, ఎంపీడీవో నాగమణి, వైద్యాధికారులు, జెన్కో హెచ్ ఆర్ డీజిఎం. భాస్కర్ రావు, జంక్ అధికారులు పాల్గొన్నారు.

జోరుగా మద్యం లూజ్ విక్రయాలు

కారు బైకుల తో బెల్ట్ షాపులకు మద్యం సరఫరా

విశాలాంధ్ర-ఉదయగిరి: మండల పరిధిలోని మద్యం షాపులలో లూజ్ విక్రయాలు జోరుగా అమ్మకాలు జరుగుతున్నాయి లూజ్ విక్రయాల మధ్యలో కిక్కు లేదని మందుబాబులు వాపోతున్నారు ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో షాపు యజమానులు ఇష్టానుసారంగ అమ్మకాలు కొనసాగిస్తున్నారని పలువురు పెదవి విరుస్తున్నారు. తెల్లవారుజాము నుంచే బెల్ట్ షాపులకుకారు బైకుల ద్వారా సరఫరా చేస్తున్నారు బ్రాందీ షాపుల పక్కన ఉన్న పర్మినెంట్ రూముల్లో 24 గంటలు మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి పర్మిట్ రూములు బారులను తలపిస్తున్నాయి. రాత్రి పగలు తేడా లేక సమయపాలన లేకుండా విచ్చల విడిగా విక్రయాలు మూడు పూవులు ఆరు కాయలుగా మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. మద్యం షాపు బస్టాండుకు సమీపాన ఉండటంతో మందుబాబులు వీరంగం సృష్టిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మహిళా ప్రయాణికులు వాపోతున్నారు రోజురోజుకు అధికమవుతున్న మద్యం విక్రయాలతో గ్రామాలలో వివాదాలకు దారితీస్తున్నాయని పలు గ్రామాల మహిళలు వాపోతున్నారు గతంలో గాంధీ జయంతి రోజున విచ్చలవిడిగా మద్యం షాపుల వద్ద విక్రయాలు జరిగిన కూడా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో మద్యం షాపుల యజమానుల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని ప్రజా సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మద్యం దుకాణాలపై నిఘా ఉంచి ఇలాంటి అమ్మకాలు జరపకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటారు లేదో వేచి చూడాలి.